క్లుప్తంగా

వ్యక్తి అదృశ్యం


సాయినాథ్

ఝరాసంగం(జహీరాబాద్): వ్యక్తి అదృశ్యమైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన సాయినాథ్‌కు మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామానికి చెందిన ఏర్పుల స్వప్నతో రెండున్నరేళ్ల క్రితం వివాహం జరిగింది. అయినే సాయినాథ్ ఇల్లరికంగా వచ్చి మాచ్నూర్ గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 15న జహీరాబాద్‌లో కోళ్లబండిపై పని చేసేందుకు వెళ్లి తిరిగి రాకపోవటంతో కుటుంబసభ్యులు సాయినాథ్ ఆచూకీ కోసం వెతికారు. అయినప్పటికీ ఫలితం లేకపోవటంతో మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన సంఘటన పటాన్‌చెరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి జిల్లాకు చెందిన శ్రీకాంత్(45) బతుకు దెరువు కోసం ఆరునెలల క్రితం పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ వచ్చి లక్కీ బాయ్స్ హాస్టల్‌ను నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో ఈ నెల 3వ తేదీ రాత్రి హాస్టల్ భవనం రెండో అంతస్తులోని డోర్ కార్టన్‌కు ఉపయోగించే ఐరన్ రాడ్ కిందపడి ఉండటంతో దాన్ని తీస్తుండగా ప్రమాదవశాత్తు పక్కనే ఉన్న విద్యుత్ వైర్‌కు రాడ్ తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై తీవ్రంగా గాయపడిన శ్రీకాంత్‌ను చికిత్స కోసం పటాన్‌చెరులోని ప్రైవేట్ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ 15వ తేదీ రాత్రి శ్రీకాంత్ మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మంగళవారం మృతుడి భార్య సాగరిక ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడి ఆత్మహత్య

జోగిపేట(అందోల్): ఉరేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందోల్ మండలం జోగిపేటలోని రిక్షా కాలనీలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీకి చెందిన ఎండీ ముతీక్ (30) ఆదివారం రాత్రి ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడి వెళ్లి తిరిగిరాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ముతిక్ కోసం వెతుకుతున్న క్రమంలో సోమవారం ఉదయం రిక్షా కాలనీకి దగ్గరలో ఉన్న వేపచెట్టుకు వేలాడుతూ కనిపించడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. కొంతకాలం క్రితం ముతీక్ విద్యుత్ తీగలను పట్టుకొని ఆత్మహత్యయత్నానికి పాల్పడినట్లు, కొన్ని రోజులుగా ఆ యువకుడి మానసిక పరిస్థితి బాగాలేదని కాలనీవాసులు తెలిపారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి


మృతి చెందిన వ్యక్తి(ఫైల్)

రామచంద్రాపురం (పటాన్‌చెరు): గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగంపల్లి చౌరస్తాలోని మెహదీపట్నం వెళ్లే బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉండటంతో గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది అతని పరీక్షించగా అప్పటికే మృతి చెందాడు. మృతుడికి సరైన ఆహారం అందక అనారోగ్యంతో మరణించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతుని ఒంటిపై గులాబీ, నీలం రంగు షర్టు, ప్యాంటు ధరించి ఉన్నాడు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

వట్‌పల్లి(అందోల్): మండల పరిధిలోని చందంపేట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రజాకవి జయరాజ్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, రాజకీయ నేతగా గుర్తింపు తెచ్చుకున్న అంబేడ్కర్‌ను ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, జెడ్పీటీసీ రమేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నారాయణ, దళిత సంఘాల నాయకులు సంజీవయ్య, సత్యనారాయణ, దేవదాస్, రాజు, ప్రసాద్, నాయకులు పులేందర్, మల్లేశం, రాములు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ప్రజాకవి జయరాజ్

ఊరూరా సంక్రాంతి సంబురాలు

ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం

జిల్లావ్యాప్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన సంక్రాంతి ఉత్సవాలు మంగళవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో గెలుపొందినవారికి ప్రజాప్రతినిధులు, గ్రామాల పెద్దలు నగదు, బహుమతులను ప్రదానం చేశారు. చిన్నాపెద్దా తేడా లేకుండా డాబాలపై డీజే సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకొని ఉత్సాహంగా గాలిపటాలను ఎగురవేశారు.


ఝరాసంగం: ముగ్గులు వేస్తున్న యువతులు


హత్నూర: బహుమతులు ప్రదానం చేస్తున్న నాయకులు


జహీరాబాద్ టౌన్: బహుమతులను ప్రదానం చేస్తున్న డాక్టర్ విజయలక్ష్మి


నారాయణఖేడ్: మహిళ ఇంటి ముందు వేసిన ముగ్గు..


జోగిపేట: జోగినాథ కాలనీలో ముగ్గు వేస్తున్న మహిళ


న్యాల్‌కల్: హద్నూర్‌లో ఇంటి ముందు వేసిన ముగ్గు


జిన్నారం: జిన్నారంలో ఇంటి ముందు వేసి ముగ్గులు


వట్‌పల్లి: కన్‌సాన్‌పల్లిలో ముగ్గులు వేస్తున్న మహిళలు


జహీరాబాద్ టౌన్: మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకుడు జైపాల్‌రెడ్డి

వైభవంగా అయ్యప్పస్వామి శోభాయాత్ర


అయ్యప్పస్వామి ఆభరణాలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న స్వాములు

సంగారెడ్డి టౌన్: అయ్యప్పస్వామి ఆభరణాల శోభాయాత్రను సంగారెడ్డి పట్టణంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని సాహితీ రాము అయ్యప్ప గురుస్వామి ఆధ్వర్యంలో సంజీవనగర్ హనుమాన్ ఆలయం నుంచి నవరత్న హనుమాన్ సహిత అయ్యప్ప ఆలయం వరకు అయ్యప్పస్వామి ఆభరణాల శోభాయాత్రను నిర్వహించారు. అనంతరం నవరత్న ఆలయంలో హరిహర నందనుడు అయ్యప్పస్వామి మూలమూర్తికి బంగారు ఆభరణాలను అలంకరించి పర్వదిన పూజలను శాస్త్రోక్తంగా జరిపారు.

పరామర్శ

ఝరాసంగం(జహీరాబాద్): గాలిపటం ఎగురేస్తూ ఇటీవల ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై మృతి చెందిన శివకుమార్ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్ ఆధ్వర్యంలో పలువురు నాయకులతో పొట్టిపల్లి గ్రామానికి వెళ్లి మృతుడి తండ్రి విఠల్ కుటుంబసభ్యులకు పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకుని భరోసా కల్పించారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్ పాటిల్, నాయకులు రాందాస్, మల్లన్న, శంశోద్దీన్, శ్రీనివాస్, శాంతుపాటిల్, శివకుమార్, శ్రీనివాస్ తదితరులు పరామర్శించినవారిలో ఉన్నారు.


మృతుడి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): శారీరక, మానసిక దృఢత్వానికి క్రీడలు దోహదం చేస్తాయని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకొని మండల పరిధిలోని వెల్టూర్ గ్రామంలో సర్పంచ్ పబ్బతి లక్ష్మారెడ్డి తల్లిదండ్రులైన పబ్బతి బుచ్చిరెడ్డి లక్ష్మమ్మ జ్ఞాపకార్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతగా నిలిచిన వెల్టూర్ రాయల్ లెజెండ్ జట్టుకు రూ.50వేల నగదుతో పాటు ట్రోఫీని, రన్నర్‌గా నిలిచిన ముబారక్‌పూర్ జట్టుకు రూ.25వేల నగదు, ట్రోఫీని అందజేశారు. ఎంపీపీ యాదమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంజన్న, నాయకులు సత్యం, సురేష్, నవీన్, వీరన్న, పాండు, శ్రీను, కిష్టయ్య పాల్గొన్నారు.


విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

విజేతలకు బహుమతులు ప్రదానం..

వట్‌పల్లి(అందోల్): సంక్రాంతిని పురస్కరించుకొని అందోలు మండల యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వాలీబాల్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. క్రికెట్ పోటీల్లో దత్తు జట్టు, ఎస్.శ్రీకాంత్ జట్ల మధ్య సాగిన పోరులో దత్తు జట్టు విజయం సాధించి మొదటి స్థానంలో నిలిచింది. వాలీబాల్ పోటీల్లో జోగాల శివకుమార్, జోగాల ప్రవీణ్‌కుమార్ జట్ల మధ్య ఫైనల్ పోరు జరగగా శివకుమార్ జట్టు మొదటి స్థానంలో నిలువగా, ప్రవీణ్ కుమార్ జట్టు రెండో స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ హాజరై బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, మహేశ్ కుమార్, తలారి బాలకృష్ణ, వనిమోహన్, ప్రభు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నీ

నారాయణఖేడ్: మండల పరిధిలోని హన్మంత్‌రావుపేట్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నీ మంగళవారంతో ముగిసింది. రన్నర్, విన్నర్ జట్లతో పాటు మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్, బెస్ట్ బౌలర్, బెస్ట్ కీపర్‌గా ఎంపికైన వారికి సర్పంచ్ దత్తు, సీపీఎం నాయకులు చిరంజీవి, కాంగ్రెస్ నాయకులు సాయిలు, శివరాజ్, నామా అనిల్, మోసిన్, నిర్వాహకులు హరి, శాంతికుమార్ నగదు బహుమతులను ప్రదానం చేశారు.


కన్‌సాన్‌పల్లిలో విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న నాయకులు


నారాయణఖేడ్: విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

హత్నూర మండల కేంద్రంలో...

హత్నూర(సంగారెడ్డి): సంక్రాంతిని పురస్కరించుకొని హత్నూర స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అట్టహాసంగా ముగిసింది. గ్రామానికి చెందిన హత్నూర కింగ్స్, హత్నూర స్టార్స్, హత్నూర రాయల్స్, హత్నూర డ్రీమ్11, హత్నూర ఛాలెంజర్స్ టీంలు పాల్గొన్నాయి. ప్రథమ స్థానంలో హత్నూర స్టార్స్, ద్వితీయ స్థానంలో హత్నూర రాయల్స్ జట్లు నిలిచాయి. విజేత జట్లకు గ్రామ పెద్దలు బహుమతులను ప్రదానం చేశారు. నిర్వాహకులు ప్రభాకర్, సాయికిశోర్, సతీష్, సంజీవ్,ఆసీఫ్, ఖదీర్ పాల్గొన్నారు.


క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేస్తున్న గ్రామ పెద్దలు

సదుపాయాల కల్పనకు కృషి

ఎమ్మెల్యే సంజీవరెడ్డి

నారాయణఖేడ్: ఖేడ్ మున్సిపాలిటీతో పాటు నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. ఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని మంగల్‌పేట్‌లో సీసీ రోడ్డుతో పాటు ర్యాకల్, గంగాపూర్‌లో హైమాస్ట్‌లైట్లను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక సదుపాయాల కల్పనతోనే గ్రామాల అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. కౌన్సిలర్లు దారం శంకర్ సేట్, ఆనంద్ స్వరూప్ షెట్కార్, సుధాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుజాత, శ్రీనివాస్, ఎంపీటీసీ అశోక్‌రెడ్డి, నాయకులు సుధాకర్‌రెడ్డి, రమేష్‌చౌహాన్ పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే తన స్వగృహంలో కల్లుగీత కార్మిక సంఘం, జంగమ సమాజ సంఘాల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అంజాగౌడ్, బాధ్యులు నర్సింహగౌడ్, అశోక్‌గౌడ్, రాంచందర్‌గౌడ్, జంగమ సమాజం బాధ్యులు మడపతి శివకుమార్, రేవణయ్యస్వామి, శ్రీశైలంస్వామి, నరేష్, విజయ్, జగదీశ్ పాల్గొన్నారు.


మంగల్‌పేట్‌లో హైమాస్ట్‌లైట్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి


ఎమ్మెల్యే సంజీవరెడ్డికి స్వాగతం పలుకుతున్న అర్చకులు

కేతకిలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి పూజలు

ఝరాసంగం(జహీరాబాద్): దక్షిణకాశిగా ప్రసిద్ధి చెందిన కేతకి సంగమేశ్వర ఆలయాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా గర్భగుడిలోని పార్వతిపరమేశ్వరులకు అభిషేకం, కూంకుమార్చన, మహామంగళహారతి తదితర పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హన్మంత్‌రావు పాటిల్, వైస్ ఎంపీపీ మల్లన్నపాటిల్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు శంకర్‌పాటిల్, సర్పంచ్ నవాజ్‌రెడ్డి, సీనియర్ నాయకులు సంగ్రామ్ పాటిల్, సంగన్న ముదిరాజ్, అశ్రఫ్‌అలీ, రుద్రయ్యస్వామి, పెంటయ్య, లియాఖత్‌అలీ, నవాజ్‌రెడ్డి, ఇస్రావుల్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

స్కూటీ ఢీకొని వ్యక్తి మృతి

పటాన్‌చెరు టౌన్: రోడ్డు దాటుతున్న వ్యక్తిని స్కూటీ ఢీకొట్టిన ఘటనలో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అమీన్‌పూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఒంగోలుకు చెందిన నర్సారెడ్డి(50) బతుకుదెరువు కోసం వచ్చి అమీన్‌పూర్ పరిధిలోని భ్రమరాంబ మల్లికార్జున కాలనీలో నివాసముంటూ ఆటోడ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం మధ్యాహ్నం బీరంగూడ రాఘవేంద్ర కాలనీ కమాన్ సమీపంలో రోడ్డు దాటుతున్న నర్సారెడ్డిని కిష్టారెడ్డిపేట వైపు నుంచి బీరంగూడ వైపు వస్తున్న స్కూటీ ఢీకొట్టింది. దీంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

తీవ్రంగా గాయపడి..

కోహీర్(జహీరాబాద్): భూ వివాదంలో ప్రత్యర్థులు చేసిన దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్‌ఐ విఠల్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మనియార్‌పల్లిలో 12 డిసెంబర్ 2023న జరిపిన దాడిలో కోహీర్ పట్టణానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంట్లోనే ఉంటున్నాడు. అయితే మండల కోఆప్షన్ మాజీ సభ్యులు అశ్రఫ్ అలీ సోదరుడు బర్కత్‌అలీ ఆరోగ్యం ఉదయం క్షీణించింది. దీంతో చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఆస్పత్రికి తరలిస్తుండగా తుదిశ్వాస విడిచాడు. మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు ఆల్టర్ చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

ఘనంగా వెంకటలక్ష్మమ్మ జాతర

కంది(సంగారెడ్డి): మండల పరిధిలోని కలివేముల శివారులో వెంకట లక్ష్మమ్మ, భూలక్ష్మమ్మ జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రఘుగౌడ్, కంది మండల అధ్యక్షుడు మోతిలాల్‌నాయక్, ఎద్దుమైలారం సర్పంచ్ మల్లారెడ్డి, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు ప్రకాష్, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నిర్మలారెడ్డి

‘ప్రజాపాలన’కు 12,827 దరఖాస్తులు

మునిపల్లి(అందోల్): ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలకు సంబంధించి మండలంలోని 30 గ్రామాల్లో 12,827 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తహసీల్దార్ తెన్‌మొళి, ఎంపీడీఓ హరినందన్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎంపీడీఓ పరిధిలోని 15 గ్రామాల్లో 6,416 మంది, తహసీల్దార్ పరిధిలోని 15 గ్రామాల్లో 6,411 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసిన 12,827 మంది వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసినట్లు పేర్కొన్నారు.

హనుమాన్ ఆలయ కమిటీ ఏర్పాటు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలంలోని శేరిపల్లి గ్రామంలో హనుమాన్ సేవ సమితి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వెంకటస్వామి గౌడ్, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గజవెల్లి ప్రశాంత్, సంయుక్త కార్యదర్శిగా అరుణ్, కోశాధికారిగా పాపగౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మాట్లాడుతూ.. తమపై బాధ్యత ఉంచి తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ పెద్దలకు, యువకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈనెల 22న అయోధ్య శ్రీరామ రామ జన్మభూమిలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా శేరిపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కృష్ణగౌడ్, చంద్రంగౌడ్, గజవెల్లి లక్ష్మీనర్సింలు, స్వామి యాదవ్, శ్రీనివాస్, రాజేశ్వర్, వెంకటేశం, యువకులు పాల్గొన్నారు.

శ్రీరాముడి అక్షింతల పంపిణీ


రాసోల్ గ్రామంలో అక్షింతలను పంపిణీ చేస్తున్న భక్తులు

కంగ్టి(నారాయణఖేడ్): ఈ నెల 22న అయోధ్యలో శ్రీరాముడి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా మండల పరిధిలోని రాసోల్ గ్రామంలో అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ పురోహితులు శ్రీనివాస్ మహారాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు. అదేవిధదంగా కంగ్టిలోని రామాలయాన్ని శుభ్రం చేసి విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ప్రమాదవశాత్తు ప్లంబర్ మృతి


గౌతమ్ సాహు(ఫైల్)

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రమాదవశాత్తు బహుళ అంతస్తు పైనుంచి కిందపడి ప్లంబర్ మృతి చెందిన సంఘటన తెల్లాపూర్ మున్సిపాలిటీలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన గౌతమ్‌సాహు(25) జీవనోపాధి కోసం తెల్లాపూర్‌కు వలస వచ్చి ప్లంబర్‌గా జీవనం కొనసాగిస్తున్నాడు. ఎప్పటిలాగే పనులకు వెళ్లిన గౌతమ్‌సాహు నిర్మాణ దశలో ఉన్న బహుళ అంతస్తులో పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడిపోయాడు. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా లింగోజిగూడ, అల్లీపూర్ తదితర గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంకల్ప యాత్ర మండల ఇన్‌చార్జి అశోక్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

రుస్తుంపేటలో ..

నర్సాపూర్ రూరల్: మండలంలోని రుస్తుంపేటలో వికాసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ విజయ భాస్కర్ రాజు, బీజేపీ మండలాధ్యక్షుడు నీలి నగేశ్, బూత్ అధ్యక్షుడు వెంకటేష్, శక్తి కేంద్రం శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని సర్పంచ్ లతకృష్ణ అన్నారు. మంగళవారం ఎం.జలాల్‌పూర్ గ్రామపంచాయతీ వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.